News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :47 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఏఐ ఫేక్ కంటెంట్‌తో పెనుముప్పు

- దానిపై విచారణ కోసం కోర్టుకు విజ్ఞప్తి చేయాలి
- సైబర్ క్రైం విభాగాన్ని బలోపేతం చేయాలి
- కంచ గచ్చిబౌలి భూములపై సమీక్ష సందర్భంగా
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో వ్యాప్తి చేసే ఫేక్ కంటెంట్ (తప్పుడు సమాచారం) కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు అధికారుల్ని ఆదేశించారు. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూములను లాక్కున్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో కృత్రిమంగా వివాదం సృష్టించారంటూ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. తదుపరి కార్యాచరణపై అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.

వివరాలు 2లో..

# డ్రగ్స్ దందాలో హవాలా!



అమెరికా నుంచి 15 మంది యువతుల ఖాతాల్లోకి నగదు బదిలీ

- వాటిని నైజీరియాకు హవాలా మార్గాల ద్వారా తరలింపు
- ఐదేండ్లలో చేతులు మారిన కోట్ల రూపాయలు
- నైజీరియా టు అమెరికా వయా హైదరాబాద్ డ్రగ్స్ దందా
- మనీల్యాండరింగ్ గుట్టు రట్టు చేసిన టీజీ న్యాబ్ విభాగం

డ్రగ్స్ దందాలో హవాలా కోణం వెలుగు చూసింది. అమెరికాలో డ్రగ్స్ కావాలనుకునే వారు హైదరాబాద్ లోని 15 మంది అమెరికా యువతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. నైజీరియన్లు వారికి వివిధ మార్గాల ద్వారా డ్రగ్స్ పంపుతున్నారు. ఇక్కడి యువతుల అకౌంట్లలో జమ అయిన మొత్తాన్ని డ్రగ్స్ పెడ్లర్లు హవాలా మార్గాల ద్వారా నైజీరియాకు తరలించుకుపోతున్నారు. టోలీ చౌకీ ప్రాంతానికి చెందిన ఓ మహిళను అరెస్టు చేయగా అసలు విషయం బయటపడింది. ఆమె బ్యాంకు లావాదేవీలపై అనుమానం వచ్చి మూడు నెలల పాటు నిఘా వేశామని టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. ఈ కేసులో ముగ్గురు నైజీరియన్లను తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. మరో 9 మంది కోసం గాలిస్తున్నారు.

నిందితులు డార్క్ వెబ్, ఫారెక్స్ మనీ ఏజెంట్ల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారి నుంచి రూ.12.50 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. భారత్‌తో పాటు అమెరికాలోనూ వీరు డ్రగ్స్‌ను విక్రయించారు. డ్రగ్ పెడ్లర్స్ అమెరికా పోలీసుల నుంచి తప్పించుకునేందుకు నగదును భారత్‌కు బదిలీ చేస్తున్నారు. ఇండియాతో పాటు అమెరికాలో నైజీరియన్ లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారు. ఐదేండ్లలో అమెరికా- ఇండియా- నైజీరియా మధ్య కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి. ఎస్కటసీ, ఎండీఎంఏ యూరప్ లోనే తయారవుతుంది. నెదర్లాండ్, బెల్జియం నుంచి ఎక్కువగా డ్రగ్స్ భారత్ కు వస్తున్నాయి. హైదరాబాద్, బెంగళూరు నుంచి అమెరికా సహా ఇతర దేశాలకు డ్రగ్స్ రవాణా అవుతున్నాయి. ఆరు నెలల్లో పది పార్సిల్స్ ఈ ముఠా విదేశాలకు పంపినట్లు టీజీ న్యాబ్ గుర్తించిందని డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు.



భద్రాద్రి రామయ్య ఎదుర్కోలు ఉత్సవం..

## పోటెత్తిన భక్తులు




భద్రాచలంలో ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరుగుతోంది.రాములోరిని చూడటానికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచి స్వామి వారికి కల్యాణ తలంబ్రాలతో పాదయాత్రగా భక్తులు భద్రాచలం చేరుకుంటుండటంతో భక్తాద్రిగా మారింది. పాదయాత్రగా శిరస్సుపై తలంబ్రాలను తీసుకుని ఆలయానికి చేరుకుని స్వామికి సమర్పించారు. క్యూలైన్లలో

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం
- మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'
- ప్రధాని మోదీకి అందజేసిన అధ్యక్షుడు అనుర కుమార
- మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన ప్రధాని మోదీ

వివరాలు 2లో..



## పోలీసుల ఎదుట లొంగిపోయిన 86 మందిమావోయిస్టులు

- మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో లొంగుబాటు
- లొంగిపోయిన వారికి రూ. 25 వేల చెక్కు అందజేత
- ఇటీవల కాలంలో 203 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ప్రభుత్వ సహాయం అందుకోవాలని ఐజీ పిలుపు



భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాలో పోలీసుల ప్రయత్నాలు ఫలించాయి. మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ చేయూత' ఫలితాలను ఇస్తోంది. ఈ ఆపరేషన్ నేపథ్యంలో, ఏకంగా 86 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో బీజాపూర్, సుక్మా జిల్లాలకు చెందిన మావోయిస్టులు కూడా ఉన్నారు. లొంగిపోయిన వారిలో 20 మంది మహిళా మావోయిస్టులు, 66 మంది పురుషులు ఉన్నారు. గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, తాజాగా 86 మంది లొంగిపోయారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకంగా 25 వేల రూపాయల చెక్కును ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మావోయిస్టులు అజ్ఞాత

వివరాలు 2లో..

## బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

### మావోయిస్టులకు అమిత్ షా కీలక పిలుపు

- బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా
- 2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా
- ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి

వివరాలు 2లో..



## టీటీడీ చైర్మన్ కు బండి సంజయ్ లేఖ



- కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి 2023లో అనుమతి లభించిందన్న సంజయ్
- 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని వెల్లడి
- ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విన్నపం

వివరాలు 2లో..

## పట్టాలెక్కనున్న అమరావతి రైల్వేలైన్

- ఈపీసీ విధానంలో నిర్మాణానికి త్వరలో టెండర్లు
- తొలుత ఎర్రుపాలెం-అమరావతి మధ్య నిర్మాణం
- కృష్ణా నదిపై వంతెన కూడా మొదటి విడతలోనే



రాజధాని పనుల్లో భాగంగా అమరావతి మీదుగా వెళ్లే ఎర్రుపాలెం-నంబూరు రైల్వేలైన్ నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కొంత భాగం భూసేకరణ కొలిక్కి రావడంతో పనులు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ సమాయత్తమవుతోంది.

వివరాలు 2లో..

## విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసిన కలెక్టర్ హరీన్‌ధీర
- 2 వారాల సమయం ఇచ్చి, స్టూడియో యాజమాన్యం వివరణ తర్వాత తదుపరి చర్యలు
- గతంలో స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా భూమి కేటాయింపు
- అందులో హౌసింగ్ లేఅవుట్ చేయాలని స్టూడియో యాజమాన్యం ప్రతిపాదన
- ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడి

వివరాలు 2లో..




## ఆర్టీఐ ప్రధాన కమిషనర్ గా శాంతి కుమారి!?

### సీఎస్ పదవికి రాజీనామా?

- ఈ నెలాఖరుతో ముగియనున్న పదవీ కాలం
- కొత్త సీఎస్ గా రామకృష్ణారావుకు చాన్స్?
- సీఎం అధ్యక్షతన ఆర్టీఐ సెలక్షన్ కమిటీ మీటింగ్
- కీలక నిర్ణయం జరిగినట్టు ఊహాగానాలు

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

- షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సిన పవన్
- సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను సమర్పించాల్సిన డిప్యూటీ సీఎం
- పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం

వివరాలు 2లో..



# ఆర్టీఐ ప్రధాన కమిషనర్ గా శాంతి కుమారి!?

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాజీనామా యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో ఆమె పదవీ కాలం ముగియనుంది. ఈ తరుణంలో ఆమెకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ పదవిని కట్టబెడతారని తెలుస్తోంది. శాంతి కుమారి స్థానంలో రామకృష్ణారావును కొత్తగా సీఎస్ గా నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 1989 ఐఏఎస్ బ్యాచ్?కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి వరకు సీఎస్‌గా ఉన్న సోమేశ్? కుమార్ ఏపీకి అలాట్ కావడంతో ఆమె సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే ప్రధాన సమాచార కమిషనర్ 2020 ఆగస్టు 24న, చివరి సమాచార కమిషనర్ 2023 ఫిబ్రవరి 24న తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు.

అప్పటి నుంచి ఎవరి నియామకమూ జరగలేదు. ఢిల్లీలోని కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ తో పాటు రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్, కమిషనర్ల పోస్టులను 8 వారాల్లోగా భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 7న కేంద్ర, రాష్ట్రాలను ఆదేశించింది. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లు, ప్రధాన కమిషనర్ లేక పోవడం వల్ల ఆర్టీఐ కింద ఇన్ఫర్మేషన్ పొందం కొంత కష్టతరంగా మారిందనే ఆరోపణలున్నాయి. గతంలో ప్రధాన కమిషనర్లుగా రాజా సదారాం, బుద్ధామురళి పనిచేశారు. తర్వాత ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదు.

గతేడాది జూన్ నెలలో ఈ పదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను ఆహ్వానించింది. పలువురు జర్నలిస్టులు, న్యాయవాదులు, పదవీ విరమణ చేసిన అధికారులు ఈ పదవుల కోసం దరఖాస్తు సమర్పించగా వాటిని వడపోసి, అర్హులైన వారితో జాబితాను సిద్ధం చేశారని సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ గా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆమె ఈ పదవి కోసం తనవంతుగా ప్రయత్నాలు చేసుకుంటున్నారనే వార్త సచివాలయ వర్గాల్లో గత నెల రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇవాళ జరిగిన సమావేశంలో ఆమె పేరు ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ప్రభుత్వం తన పేరు ఖరారు చేయగానే ఆమె స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుంటారని సమాచారం.

# ఏఐ ఫేక్ కంటెంట్‌తో పెనుముప్పు

- మొదటి పేజి తరువాయి

ఇలాంటి వాటిని అడ్డుకునేందుకు రాష్ట్రంలో సైబర్ క్రైం విభాగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. అందుకోసం అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సీఎం సూచించారు.

**ఆ భూముల్లో 25 ఏళ్లుగా ఎన్నో భవనాలు**

'కంచ గచ్చిబౌలి సర్వే నంబర్ 25లోని భూముల్లో గత పాతికేళ్లుగా అనేక ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు భవనాలు, అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ భవనాలను నిర్మించారు. అప్పుడు ఎలాంటి ఆందోళనలు జరగలేదు. వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు లేనేలేవు. అదే సర్వే నంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైంది?' అంటూ సమావేశంలో చర్చ జరిగింది. 'నెమళ్లు ఆర్తనాదాలు చేసినట్లు ఆడియోలు.. బుల్డోజర్ల ధాటికి జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారుచేశారు. వీటిని కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయస్థాయిలో చర్చకు దారితీసింది. వాస్తవాలు వెల్లడించేలోగానే అసత్యాలు వైరల్ కావడం ప్రభుత్వానికి సవాలుగా మారింది' అని అధికారులు సీఎంకు వివరించారు.

ప్రజాస్వామ్యానికే పెనుసవాలు

'ఏకంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహాం, దియా మీర్జా, రవీనాటాండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా వ్యాపించిన ఫేక్ ఫొటోలు, వీడియోలనే నిజమని నమ్మి.. పోస్టు చేయడం ద్వారా సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారు' అని చర్చ జరిగింది. ఈ భూములపై మొదట ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్‌ఝా కొద్దిసేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు

చెప్పినా.. మిగతా ప్రముఖులు అదే ఫేక్ వీడియోను ప్రచారం చేశారు' అని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచ గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశం అభిప్రాయపడింది. పాకిస్థాన్, చైనా సరిహద్దు వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఇదే తీరుగా ఫేక్ కంటెంట్ సృష్టిస్తే ప్రమాదకరమన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారిలాంటివని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

# పట్టాలెక్కనున్న అమరావతి రైల్వేలైన్

- మొదటి పేజి తరువాయి

తొలుత 27 కి.మీ.మేర ట్రాక్‌తోపాటు కృష్ణా నదిపై వంతెన నిర్మాణానికి రెండు నెలల్లో టెండర్లు పిలిచేలా కార్యాచరణ సిద్ధం చేసింది. కాజీపేట-విజయవాడ లైన్‌లోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి మొదలై రాజధాని అమరావతి మీదుగా గుంటూరు జిల్లా నంబూరు వద్ద విజయవాడ-గుంటూరు లైన్‌లో కలిపేలా 57 కి.మీ. మేర రైల్వేలైన్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు భూసేకరణ దాదాపు రెండు నెలల్లో పూర్తి కానుంది. అందుకే తొలుత ఎర్రుపాలెం-అమరావతి మధ్య 27 కి.మీ. రైల్వేలైన్, కృష్ణా నదిపై 3.2 కి.మీ.వంతెన నిర్మించనున్నారు. 27 కి.మీ. ఒక ప్యాకేజీగా, వంతెన మరో ప్యాకేజీగా పనులు అప్పగిస్తారు. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో టెండర్లు పిలవనున్నారు.

27 కి.మీ.మేర లైన్ నిర్మాణానికి రూ.450 కోట్లు, వంతెనకు రూ.350 కోట్లు ఖర్చవుతాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ట్రాక్, వంతెన మూడేళ్లలో నిర్మించేలా రైల్వే శాఖ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

అయితే రెండేళ్లలో పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు రైల్వే శాఖను కోరారు. ట్రాక్ రెండేళ్లలో పూర్తిచేసే వీలుంటుందని, వంతెన మాత్రం మూడేళ్లు పడుతుందని వారు చెబుతున్నారు. ముమ్ముందు అమరావతి రైల్వేస్టేషన్ నిర్మాణానికి ప్రత్యేక టెండరు పిలవనున్నారు. రాజధాని స్టేషన్ కావడంతో దీనిపై ప్రత్యేక దృష్టి పెడతారని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

**తాడికొండ వద్ద రైతుల అభ్యంతరాలు**

అమరావతి నుంచి నంబూరు వరకు 26.5 కి.మీ. రైల్వేలైన్ పనులు మాత్రం కొంత ఆలస్యమయ్యే అవకాశముంది. సీఆర్‌డీఏ పరిధిలోని తాడికొండ ప్రాంతంలో రైల్వేలైన్‌కు భూములివ్వడానికి రైతులు అభ్యంతరం చెబుతున్నారు. వీలైనన్ని ఎక్కువ అండర్‌పాస్‌లు నిర్మించి ఇబ్బంది లేకుండా చూస్తామని రైల్వేశాఖ చెబుతున్నప్పటికీ వారు పట్టు వీడటం లేదు. రైతులను ఒప్పించి భూమి సేకరించేందుకు సీఎంవో, సీఆర్‌డీఏ అధికారులు ప్రయత్నిస్తున్నారు. సమస్య కొలిక్కి వస్తే రెండో దశలో అమరావతి-నంబూరు మధ్య రైల్వేలైన్ నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని రైల్వేశాఖ భావిస్తోంది.

# బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

భద్రతా దళాల చేతిలో వరుస ఎదురుదెబ్బలు తింటోన్న మావోయిస్టులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక పిలుపునిచ్చారు. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలి.. జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. శనివారం (ఏప్రిల్ 5) ఛత్తీస్ గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో అమిత్ షా పర్యటించారు. ఈ సందర్భంగా దంతేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రతా దళాల ఉన్నతాధికారులతో అమిత్ షా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి సుస్థిరమైన భారత్ మోడీ సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో బుల్లెట్లు పేల్చే టైం అయిపోయిం దని.. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నక్సలైట్ రహిత గ్రామాల అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధి కేటాయిస్తామని తెలిపారు. బస్తర్‌లో నక్సలిజం అంతమయ్యే దశలో ఉందని.. 2026 మార్చి నాటికి భారత దేశంలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని పునరుద్ఘాటించారు.

"గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారు. 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ జన జీవన స్రవంతిలో కలిశారు. లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నేను మీకు హామీ ఇస్తున్నా. కానీ ఆయుధాలు మోసే మావోయిస్టులను భద్రతా దళాలు తగిన రీతిలో ఎదుర్కొంటాయి. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదు. భవిష్యత్తుకు చిహ్నం" అని హాట్ కామెంట్స్ చేశారు అమిత్ షా. కాగా, 2026 మార్చి నాటికి భారత్?ను నక్సల్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా దళాలు మావోయిస్టుల కంచుకోట దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరుగుతోన్న ఎదురు కాల్పుల్లో నక్సలైట్లకు భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. గడిచిన మూడు నెలల్లోనే దాదాపు 300 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, ఇతర కీలక నేతలు ఉండటం గమనార్హం. చలపతి, సుధాకర్, రేణుక వంటి అగ్ర నాయకుల మరణంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.

## రాములోరి లగ్గం.. పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

సీతారాముల కల్యాణానికి సర్వం సిద్ధమైంది. భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ముస్తాబైంది. మిథిలా స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్?లగ్నంలో సీతారాముల కల్యాణం జరగనుంది. రాములోరి పెండ్లిని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఇప్పటికే భద్రాచలం చేరుకుంటున్నారు. తానీషా శాసనాన్ని అనుసరించి స్వామి వారి కల్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం రేవంత్?రెడ్డి సమర్పించనున్నారు. 7న జరిగే పట్టాభిషేకం కార్యక్రమానికి గవర్నర్? జిష్ణుదేవ్ ?వర్మ హాజరుకానున్నారు. కాగా, స్వామి వారి కల్యాణం అనంతరం ఐటీడీఏలో నిర్మించిన ట్రైబల్ మ్యూజియంను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అలాగే సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేయనున్నారు.

**చలువ పందిళ్లు.. పొగమంచు యంత్రాలు**

రాములోరి కల్యాణానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. కల్యాణం రోజున భక్తులందరికీ ఉచిత దర్శనం కల్పిస్తున్నారు. కల్యాణం జరిగే స్టేడియంలో ప్రత్యేక సెక్టార్లు ఏర్పాటు చేశారు. ఎండల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు వేయడంతో పాటు పొగమంచు యంత్రాలను అమర్చారు. లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో 800 ఫాగర్స్ బిగించారు. సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్షంగా 32 వేల మంది వీక్షించేలా స్టేడియంలో 24 సెక్టార్లు ఏర్పాటు చేశారు. ఆలయం బయట ఎల్ఈడీ టీవీల ద్వారా కూడా భక్తులు తిలకించేలా ఏర్పాట్లు చేశారు. మొత్తం రూ.4 కోట్ల ఖర్చుతో భక్తుల కోసం సౌలతులు కల్పిస్తున్నారు. భక్తులకు తాత్కాలిక వసతి, 250 కిలోల ఉచిత తలంబ్రాలు, 2.50 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధం చేశారు. ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు పోస్టల్, ఆర్టీసీ ద్వారా ఇంటింటికీ పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. 80 ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఉచిత తలంబ్రాలు, 26 కౌంటర్లలో ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు.

ఆలయం చుట్టూ, స్టేడియం, టౌన్‌లో తాగునీరు కోసం 200కు పైగా నల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా మంచినీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నారు. వాహనాలకు పార్కింగ్?సదుపాయం కల్పించారు. తాత్కాలిక, మొబైల్? మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. భద్రాచలం పట్టణాన్ని 15 జోన్లుగా విభజించి 300 మంది సిబ్బందితో శానిటేషన్? కార్యక్రమాలు చేపట్టారు.

10 వైద్య శిబిరాలు, 5 అంబులెన్సులు, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక బెడ్లు ఏర్పాటు చేశారు. కాగా, రాములోరి కల్యాణానికి వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ 300 బస్సులు నడుపుతున్నది. బస్టాండ్ నుంచి ఆలయానికి ఉచిత బస్సు సదుపాయం కల్పించింది. భద్రాచలం నుంచి పర్ణశాలకు ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సు నడపనుంది.

**భారీ బందోబస్తు..**

సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 1,800 మంది సిబ్బందితో సెక్యూరిటీ కల్పిస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో వీఐపీలకు భద్రత పెంచారు. ఓవైపు చత్తీస్‌గఢ్ ?సరిహద్దుల్లో కూంబింగ్?ఆపరేషన్ చేస్తూనే, మరోవైపు భద్రాచలంలో రక్షణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీ రోహిత్?రాజ్, ఏఎస్పీ విక్రాంత్?సింగ్?కుమార్?పర్యవేక్షణలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పోలీసులు టెంపుల్?ఏరియాలో పహారా కాస్తున్నారు. భద్రాచలం పట్టణాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. బారికేడ్లు పెట్టి ఆంక్షలు విధించారు.

**నాడు మాస్టర్ ప్లాన్ పేరుతో కేసీఆర్ హడావుడి..**

గత బీఆర్ఎస్ సర్కార్ తానీషా శాసనానికి తూట్లు పొడిచింది. పదేండ్ల కాలంలో కేవలం రెండుసార్లు మాత్రమే (2015, 2016) రాములోరి కల్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. ఒకసారి అతని మనుమడు తలంబ్రాలు తీసుకురావడం వివాదాస్పదమైంది. భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్.. ఆనాడు మాస్టర్? ప్లాన్ ?పేరుతో హడావుడి చేశారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

ప్రధాని మోదీకి శ్రీలకంలో అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'తో అక్కడి ప్రభుత్వం సత్కరించింది.ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసినందుకు ప్రధాని మోదీకి ఈ అత్యున్నత పౌర పురస్కారం లభించింది.శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం మిత్ర విభూషణ పతకాన్ని అందుకున్న తర్వాత ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేశారు. ఈ సత్కారానికి శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేకు ప్రజలకు ఆయన థ్యాంక్స్ చెప్పారు. థాయిలాండ్ పర్యటన అనంతరం శ్రీలంకలో పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ. ఇరుదేశాల మధ్య స్నేహం, సరస్పర సహకారం గురించి శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార
దిసానాయకేతో చర్చించారు. రెండు దేశాల మత్స్యకారుల సమస్యలు, పరిష్కారం, ఖైదీలుగా ఉన్న మత్స్యకారుల విడుదల చేయాలని వారి పడవలను అప్పగించాలని ఇరు దేశాల మధ్య ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గుజరాత్ లోని ఆరావళి పర్వతాల్లో లభించిన పురాతన సాంప్రదాయ వస్తువులను శ్రీలంకకు పంపిస్తున్నట్లు ప్రధానిమోదీ ప్రకటించారు.

# టీటీడీ ఛైర్మన్ కు బండి సంజయ్ లేఖ

:టీటీడీ ఛైర్మన్ బీఆర్ నా యుడుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ధూప, దీప, నైవేద్యాల కు నోచుకోని అనేక దేశాలయాను
టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని లేఖలో ఆయన ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయడంతో పాటు, హిందూ దేవాలయాల నిర్మాణానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని కితాబునిచ్చారు. 2023లో కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని బండి సంజయ్ తెలిపారు. అయితే, ఆ తర్వాత ఆలయం నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. టీటీడీ నిర్మించే ఆలయం కోసం కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల భక్తులు కూడా ఎదురు చూస్తున్నారని.... ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన 86 మందిమావోయిస్టులలు

- మొదటి పేజి తరువాయి

జీవితాన్ని విడిచిపెట్టి, సాధారణ జీవితంలోకి రావాలని కోరారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఇతర పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై ఇటీవల కాలంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అంతేకాకుండా, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టుల కార్యకలాపాలు అడ్డుగా ఉన్నాయని గుర్తించి, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా గత నాలుగు నెలల్లో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు.

## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ నెల 11న ఒంటిమిట్టలో కోదండరాములవారి కళ్యాణోత్సవం జరగనుంది. ఏపీ ప్రభుత్వం తరపున స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

## విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ హరీన్‌ధీర తెలిపారు. రెండు వారాల సమయం ఇచ్చి, వారి వివరణ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో చిత్ర పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా
భూమి కేటాయించామని, 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని వారు ప్రతిపాదించారని తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కాగా, రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం కేటాయించిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం... రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోడియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీసులు జారీ చేశారు.

### భద్రాద్రి రామయ్య ఎదుర్కోలు ఉత్సవం..

## పోటెత్తిన భక్తులు

- మొదటి పేజి తరువాయి

భక్తులు కిటకిటలాడారు. సీతారామయ్య దర్శనం కోసం భక్తులు వేచి చూశారు. ఏప్రిల్ 6న మిథిలాస్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణానికి సీఎం రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్నారు. స్టేడియంలో సెక్టార్లు ఏర్పాటు చేసి పొగమంచు యంత్రాల ద్వారా చల్లదనం కల్పిస్తున్నారు. 2.50లక్షల లడ్డూలు భక్తుల కోసం సిద్ధం. చేశారు. 2.50 క్వింటాళ్ల తలంబ్రాలను కూడా భక్తులకు పంపిణీ చేసేందుకు 80 కౌంటర్లు ఏర్పాటు చేశారు. 1800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు క్యూఆర్ కోడ్ ద్వారా భక్తులకు కల్పించే సదు పాయాలను తెలియజేసేలా ఫ్లెక్సీలు ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేశారు. పట్టాభిషేకానికి 7వ తేదీన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వస్తున్నారు. లోక కల్యాణంగా భావించే రాములోరి కల్యాణానికి దక్షిణ అయోధ్య భద్రాద్రి దివ్యక్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

## జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో



**ఏప్రిల్ 05 ( సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండల్ హెడ్ క్వార్టర్స్ లో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా ఎమ్మార్పీఎస్ చేగుంట మండల ఆధ్వర్యంలో అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ కోశాధికారి బక్క సాయి బాబా మాదిగ మండల ఉపాధ్యక్షులు నీలరాములు పొట్టి గణేష్ దశరథము పుర్రాగము సంద్రు స్వామి పట్నం తానేష తదితరులు పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో కొలుపుల రామస్వామి మాట్లాడుతూ 1935లో దళితులకు సమన్వత్వం సాధించడానికి అంకితమైన సంస్థ అయినా ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు మరియు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు 1946లో ఆయన జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా భారత దేశపు మొదటి మంత్రివర్గంలో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు మరియు భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా కూడా పని చేశారు అక్కడ ఆయన సామాజిక న్యాయం జరగడంలో పొందుపరచందని నిర్ధారించారు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ ఐఎన్సి సభ్యుడిగా తదుపరి 30 సంవత్సరాలు వివిధ శాఖలో మంత్రిగా పనిచేశారు అత్యవసర పరిస్థితి 1975 సమయంలో ఆయన ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ 1977లో కాంగ్రెస్సు విడిచిపెట్టి తన కాంగ్రెస్ పార్టీ డెమోక్రసీ తో పాటు జనతా పార్టీ కుటుంబంలో చేరారు మరియు తర్వాత భారత ఉప ప్రధానిగా 19779లో పనిచేశారు తర్వాత 1981 ఆయన కాంగ్రెస్ చేను స్థాపించారు ఆయన మరణించినప్పుడు ఆయన తాత్కాలిక ప్రభుత్వంలో జీవించి ఉన్న చివరి మంత్రి మరియు స్వతంత్ర భారతదేశపు మొదటి మంత్రివర్గంలో జీవించి ఉన్న చివరి అసలు సభ్యుడు బాబు జగ్జీవన్ ఆయన ఆశయాలను కొనసాగిస్తాం ఆయన చేసిన పనులను జ్ఞాపకం చేసుకోవడం జరిగింది గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రావు, అమర్ హై

## శ్రీ సరోజినీ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారిపై సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు.....

- డాక్టర్ భర్త కుమార్ రెడ్డి నా భర్తను కాపాడాడు: విద్యాసాగర్ భార్య ప్రశాంతి....



**( సీ కే న్యూస్)** కొత్తకోటకు చెందిన విద్యాసాగర్ అనే వ్యక్తి ఇటీవల నరాల వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో కొత్తకోట కు చెందిన సరోజిని హాస్పిటల్ కి విద్యాసాగర్ తన భార్య తో హాస్పటల్ కు వెళ్లగా... డాక్టర్ బాలకృష్ణ తో ట్రీట్మెంట్ చేసుకొని ఇంటికి వెళ్లగా, 2,3 రోజులు గడిచిన తర్వాత కూడ ఆ వ్యాధి లో ఎలాంటి మార్పు రాలేదు. కానీ విద్యాసాగర్ తొడ పై వాపులు రావడంతో మళ్ళీ హాస్పటల్ కీ వెళ్లగా, ఐస్ ముక్కలతో ట్రీట్మెంట్ చేసి పంపించారని విద్యాసాగర్ భార్య ప్రశాంతి తెలుపడం జరిగింది. మరుసటి రోజున ఇరుగుపొరుగు వారి సూచనమేరకు మహబూబ్ నగర్ తీసుకెళ్లండి అని చెప్పడంతో, వెళ్ళిరావడం జరిగింది. అయినా విద్యాసాగర్ కు ఉన్న వ్యాధిలో ఎలాంటి మార్పు రాలేదు.

మళ్ళీ మరుసటి రోజున పెబ్బేరు లోని సరోజినీ హాస్పటల్ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లగా ట్రీట్మెంట్ మొదలుపెట్టి చేసి నా భర్త ను కాపాడాడు.

కానీ గత రెండు, మూడు రోజుల నుంచి సోషల్ మీడియాలో శ్రీ సరోజినీ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారిపై ఆసత్య ప్రచారాలు చేస్తున్నారు. సోషల్ మీడియా లో వచ్చేది అంత అవాస్తవమే, వాస్తవం కాదు. ఆపరేషన్ థియేటర్ లో ఫోటో లు దింపి సోషల్ మీడియా లో పెడుతూ తప్పుదొవా పట్టిస్తూ, ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారాని విద్యాసాగర్ భార్య ప్రశాంతి %జఖ% న్యూస్ కు తెలియజేయడం జరిగింది.

## సన్న బియ్యం పేదలకు వరం



**ఏప్రిల్ 05 ( సీ కే న్యూస్) చేగుంట**: చేగుంట మండలం చిన్న శివనూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్లి వారు మాట్లాడుతూ

ప్రతి పేద వాళ్ళ సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తో అన్నం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిదని వారు చెప్పడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేమ్ఒద్దీన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ గ్రామ అద్యక్షులు ప్రతాప్ గౌడ్ ,నవీన్, సురేష్, బాబు దిలర్ కార్యకర్తలు లబ్దిదారులకు పాల్గొన్నారు

# మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విద్యతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు
- మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి
- స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -05:**
మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు.

80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు.

విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు.

మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు.

మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయవద్దని అన్నారు. భారత దేశం ఎదుర్కొన్న ఆహార సంక్షోభ సమయాల్లో హరిత విప్లవం తీసుకుని రావడంలో జగ్జీవన్ రామ్ కృషి ఉందని అన్నారు. నేడు పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందంటే గతంలో ఇటువంటి మహనీయులు చేసిన కృషి కారణమని కలెక్టర్ తెలిపారు.

సమాజంలో వేల సంవత్సరాల నుంచి అణిచివేతకు గురై వెనుకబడిన వర్గాలకు దేశ సంపదలో మొదటి హక్కు కల్పించి, వారిని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు వివిధ శాఖలు పని చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు సమానంగా అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

మనం వ్యక్తిగతంగా ఎదగడం ముఖ్యం కాదని, మనం ఎదిగే సమయంలో మరో నలుగురికి తోడ్పాటు అందించాలని, అప్పుడే జీవితానికి ఒక సార్ధకత ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బాటలో పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్న గ్రామంలో జన్మించినా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడంలో కృషి చేశారని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో అతి చిన్న వయస్సులో స్థానం సంపాదించుకున్నారని, 40 సంవత్సరాల పాటు అనేక మంత్రిత్వ శాఖలలో పని చేసి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని తెలిపారు.

వ్యవసాయ శాఖ మంత్రిగా పేదల ఆకలి తీర్చేందుకు హరిత విప్లవం తీసుకుని వచ్చారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె లోకసభ స్పీకర్ గా ఉన్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం జరిగిందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మహనీయుల చరిత్ర, ఆశయాలు ఆలోచన విధానం తెలియజేయాలని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా చేశారని, 29 సంవత్సరాల చిన్న వయస్సులోనే శాసన మండలికి ఎంపికయ్యారని, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.

సుదీర్ఘ కాలం పని చేసి పార్లమెంటరీ వ్యవస్థకు గౌరవం తీసుకువచ్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్నతనం నుంచి అంటరాని తనం వంటి వివక్షత, అవమానాలను ఎదుర్కొంటూ రాజ్యాంగ సంస్థల్లో కీలక పదవులు చేపట్టి అత్యున్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.

అంటరానితనం గతంలో చాలా ఉండేదని, మంచి నీరు త్రాగేందుకు దళితులకు ప్రత్యేక కుండలు ఉండేవని, ఇటువంటి దుర్భర పరిస్థితుల నుంచి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్య, సాంకేతికతల కారణంగా ప్రస్తుతం అందరం సమానంగా ఉన్నామని అన్నారు.

దళితుల పట్ల జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. దళితులకు ఆలయాల్లో ప్రవేశాలు కల్పించాలని ఉద్యమాలు చేశారని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ అభివృద్ధి చేశారని అన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ జమళ్ళముడి దాస్ మహారాజ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువుకున్నారని తెలిపారు. కార్మికులకు కార్మిక చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయంటే దానికి కారణం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మీ సేవా యూనిట్ల ఏర్పాటును వేగవంతంచేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వేలాది మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముదుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్ లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్

**ఏప్రేల్ 05 ( సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట మండల కేంద్రంలో, మహానేత గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్.

భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు...

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి గొప్ప దార్శనికుడు బాబూజీ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యం శ్రీనివాస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ మోహన్ నాయక్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## దళిత మహిళపై తప్పుడు కథనాలకు మూల్యం చెల్లించక తప్పదు దాసరి శేఖర్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,** భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ దళిత మహిళ పట్ల అభ్యంతరంగా మాట్లాడుతూ తనని అవమానిస్తున్న తీరును మాల మహానాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో సాంఘిక సంక్షేమ గురుకుల కు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న దళిత మహిళగా ఉండటం వల్ల ఏడిస్తున్న తీరును అందుకు నిదర్శనమని అన్నారు తాను చెయ్యని తప్పుకు శిక్ష అనుభవించేలా బలి పశువులు చేస్తున్నారని 20 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా సేవలు అందించడం జరిగిందని కొంతమంది విలేకరుల పేరు చెప్పి సందాలకి దందాలకి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని దళిత మహిళ ఉద్యోగస్తులపై తప్పుడు ఆరోపణ చేసే వారి తక్షణమే అధికారులు ఎట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని లేనిపక్షములు జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య సినీగిరి సిటీ బాబు రమేష్ శీను తదితరులు పాల్గొన్నారు

## సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది.. సోకు రాష్ట్ర ప్రభుత్వానిది....

పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ కుమార్



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఉచిత బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది కిలో మాత్రమే
యాదాద్రి భువనగిరి జిల్లా: ఆత్మకూరు(ఎం) మండలం: ఉగాది నుంచి సన్నబియ్యం అందిస్తామని చెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చేది కేవలం ఒక్క కిలో మాత్రమేనని,ఉచిత బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమని, కానీ.. ఆ విషయాన్ని బయటకు రానీయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని,రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరు కేజీల్లో అందులో 5 కేజీలు కేంద్రం ఇస్తున్నవేనని బిజెపి సోషల్ మీడియా భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ అన్నారు.శనివారం బీజేపీ(%దీజీూ%) నాయకులు కొరటికల్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద రేషన్ బియ్యం అందిస్తున్నది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమేనని కరోనా కాలం నుంచి నేటి వరకు కుటుంబంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 5 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నాయకులు రేషన్ దుకాణాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం హాస్యాస్పదమన్నారు. రేషన్ దుకాణల వద్ద స్లిప్‌లపై ఏమి రాసి ఉందో లబ్ధిదారులకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాగటి సురేష్, బూత్ అధ్యక్షులు కోల సోమేష్, పల్లపు విజయ్ కుమార్, మండల యూత్ నాయకులు మేటె సాయి కుమార్, జోగు అజయ్,నవీన్,గణేష్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 05,** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కొనియాడారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహ ర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర



వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనప కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమాదేవి, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది మరియు కాకెల్లి సైమన్ కమిటీ కన్వీనర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,**

పాల్వంచ స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంగా విద్యార్థుల ఆనందం, భావోద్వేగం మిళితమైన అపురూప క్షణాలను అందరూ ఆస్వాదించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురు అయ్యే ప్రతి సవాలను అవకాశంగా మార్చుకొని తమ కల లను నిజం చేసుకోవాలని, తమకున్న క్రమశిక్షణ ధైర్యం సమర్థత విజయానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ పాఠశాలలో పొందిన జ్ఞానం తమకు భవిష్యత్తులో మార్గ నిర్దేశం చేస్తుందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎప్పటికీ గుర్తుండి పోతుందని,ఈ పాఠశాలతో ఏర్పడిన అనుబంధం, పొందిన విద్య విలువలు ఆటలు పరీక్షల ఒత్తిళ్లు టీచర్ల శిక్షలు మరచిపోలేని మధురస్మృతులు గా మిగిలిపోతాయని భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని భావోద్వేగంతో తెలియజేసినారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... పాట ప్రదర్శన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసినది.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం.

- భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 05,** గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు మరియు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను వారు సందర్శించి మ్యూజియంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ చిత్రాలను కళాఖండాలను, పాతకాలపు మట్టి ఇండ్లు, చిన్నారులకు నిర్మాణం చేపట్టిన ఆట స్థలము బోటింగ్ పాయింట్, బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ స్థలాలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసి గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వారు పూజించే దేవతామూర్తులు సహజత్వాన్ని ఉట్టిపడేలా ఉన్నాయని, మ్యూజియంలోని పాతకాలపు కళాఖండాలను, గిరిజనులు ఉపయోగించే పనిముట్లను చూస్తే మా చిన్ననాటి స్మృతులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. నేటితరం యువతీ యువకులకు గిరిజన జీవన విధానాలను ఆచార వ్యవహారాలను తెలియజేసే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయడం నిజంగా గిరిజన సంస్కృతి అంతరించిపోకుండా సజీవంగా ఉంటుందని, ఇంతటి మహత్తరమైన మ్యూజియం ఏర్పాటుకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతగా మ్యూజియమును సర్వ సుందరంగా తయారు చేసినందున వారందరికీ అభినందిస్తున్నట్లు వారు తెలిపారు.

అనంతరం ప్రాజెక్టు అధికారి శాసనసభ్యులు ఇద్దరిని మ్యూజియంలోపల కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను మట్టి ఇళ్లను చూపించి వాటికి సంబంధించిన చరిత్రను వివరించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**సి.కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఇరిగేషన్ ఇంజనీర్ గూడూరు మోహన్ రెడ్డి సంతాప సభలో చిత్రపటానికి పూలమాలవేసి శనివారం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో మండల పరిధిలోని తన సొంత గ్రామమైన ఏదుళ్ళగూడెం గ్రామంలో రైతులకు సాగునీరు అందించేందుకు గూడూరు మోహన్ రెడ్డి ఇరిగేషన్ ఇంజనీరింగ్ గా ఉండి తన సొంత గ్రామంలో 2005 నుండి2006 సంవత్సరంలో లిఫ్టు ఇరిగేషన్ ద్వారా రైతులకు సుమారు 600 ఎకరాలకు పైపు లైన్ ద్వారా సాగు అందించడానికి నిధులు మంజూరు చేయించి వారి కలను నెరవేర్చారని చెప్పారు అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పైప్ లైన్ కోసం 28 లక్షలు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ద్వారా నిధులు మంజూరు చేయించి రైతులు కన్న కళలను నెరవేర్చారని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి పడమటి మమతారెడ్డి వారి కుటుంబ సభ్యులు గూడూరు లక్ష్మారెడ్డి పల్లవి గూడూరు అరవింద్ రెడ్డి సిల్వి రెడ్డి మనవడు మనవరాలు విదీశారెడ్డి రియాన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాజీ సర్పంచులు బోడపట్ల భారతమ్మ జాన్ రెడ్డి బుర్ర స్వామి కొంతం శ్రీను ఎంపీటీసీ గూడూరు వెంకట్ రెడ్డి కందాడి యాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేగల పాండు యాదవ్ కొమురెల్లి బాలకృష్ణారెడ్డి రేపాక సందీప్ రెడ్డి ఎర్ర అశోక్ రెడ్డి మునుకుంట్ల వెంకులు చేకూరి భారతమ్మ గోపాల్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం పంపిణీ. ప్రభుత్వ లక్ష్యం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 05.**వలిగొండ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని ఎదుళ్లగూడెం. వెలువర్తి.గోపరాజుపల్లి. సంగం గ్రామాలలో రేషన్ డీలర్లు మునుకుంట్ల వెంకులు, వల్లమాల రత్నయ్య, కడవేరి నరసింహ, వంగపెల్లి శ్రీనివాస్ ప్రతి రేషన్ షాపును తోరణాలతో అలంకరించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెలా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామం పెద్దలు నాయకులు, బద్దం సంజీవరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, మరియు ఉక్కుర్తి స్వామి,,కొంతం శ్రీనివాస్ గూడూరు వెంకట్ రెడ్డి కొంతం లావణ్య ములుపోజు మాలతి సలిగంజి బిక్షపతి స్వామి మల్లారెడ్డి రమేష్ గోపాల్ స్వామి పృద్వి పద్మా రెడ్డి నవనీత నానమాల ఉప్పలయ్య ఎడవల్లి యాదయ్య అంజయ్య వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి గారి సంతాప సభలో పాల్గొన్న, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.** ఈరోజు టేకులసోమారం %వీమీ% ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు గూడూరు మోహన్ రెడ్డి గారి సంస్మరణ సభ లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు ఎదుల్ల గూడెం గ్రామానికి మూసి బీమలింగం దగ్గెర లిఫ్టును పరిశీలించారు అలాగే టేకులసోమారం గ్రామం లో ఎండిపోయిన వరిసేనును



పరిశీలించారు వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు నష్టపరిహారం కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులి ఈ కార్యక్రమంలో పైళ్ళ శేఖర్ రెడ్డి గారు మాజీ భువనగిరి శాసనసభ్యులు,కంచర్ల రామకృష్ణా రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిగారు,రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి.

- మహాజననేత పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్న తరపున దండోరా ఉద్యమం తరుపున యావత్ దళిత సమాజం తరపున ఆ మహనీయునికి ఇదే నా నమస్సుమాంజలి.
- బొడ్డు దయాకర్ మాదిగ జాతీయ పొలిటీబ్యూరో సభ్యులు



**సీకే న్యూస్ ఏప్రిల్ 5 శనివారం హనుమకొండ జిల్లా మండలం ధర్మసాగర్ ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ

బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం. బీహార్లో ఒక సామాన్య రైతు కుటుంబంలో ఏప్రిల్ 5న 1908 జగ్జీవన్ రామ్ జన్మించారు ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి.

ఆయన జన్మదినాన్ని భారతదేశమంతట సమతా దివసుగా జరుపుకుంటారు పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటిసారిగా వివక్షను ఎదుర్కొన్నారు అలాగే విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారు ఇది సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారు. అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం హమండ్ కమిషన్ ముందు వాదన వినిపించారు .రాజ్యాంగ సభలో సభ్యుడుగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక న్యాయ రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి తర్వాత కమ్యూనికేషన్. రైల్వే. రవాణా. ఆహార .వ్యవసాయ .రక్షణ వంటి కీలక శాఖలో బాధ్యతలు నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలోనూ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేసి . 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభసభ్యుడుగా కొనసాగారు దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చూరుగా పాల్గొనేవారు కూడా అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహోన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు ఈరోజు బాబు జగ్జీవన్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు , రాజకీయ నేతలు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో స్కూల్..



- డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాంలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి.
- ముువ్వన్నెల జెండా ఉంచా రహే హమారా..దిశగా వీచే వాయువునవుదాం...
- విద్యతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు కీర్తి ప్రతిష్టల కోసం కృషి చేయాలి..
- కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగర కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఇర్షాద్ సేవలు అభినందనీయం..
- గ్లోబల్ రెయిన్ బో స్కూల్ స్టూడెంట్స్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..
- ప్రతీ స్టూడెంట్ కి గెలుపు తథ్యం. మలుపులు గెలుపుకు పునాది కావాలి.
- కూసుమంచి నా ఊరే.. మా నాన్నగారు ఇక్కడే జన్మించారు..
- విద్య, క్రీడారంగాలలో విద్యార్థుల ఇష్టాలకు తల్లిదండ్రులు మద్దతు పలకాలి...
- భవిష్యత్తో సమాజానికి తోడ్పాటును అందించే విధ%శీ%గా కృషి చేయాలి.
- మత సామరస్యాన్ని పెంపొందించేలా పిల్లల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి..
- ఉర్రూతలూగించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు..
- గ్లోబల్ రెయిన్ బో గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో డాక్టర్ కూరపాటి ప్రదీప్..

**సికె న్యూస్ ప్రతినిధికూసుమంచి ఏప్రిల్ 05::** క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అని, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాల గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..

భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడు వీధి దీపాల క్రింద కూర్చుని చదివి భారత రాజ్యాంగ నిర్మాత అయినారని, వీధిదీపాల క్రింద కూర్చుని చదివే స్థితి నుంచి వెలుతురుని పంచే

ఎల్ ఈ డి కాంతిలో

మన పిల్లలు చదువుకుంటూ ఉన్న పరిస్థితిని. మనం చూస్తున్నాం అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, సైకిల్ పై పేపర్ వేసిన దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఉద్ఘాటించారు.

చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి , పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.. చదువుతో పాటు క్రీడలలో విద్యార్థులు భాగస్వామ్యం అయినపుడే శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యానికి ఈ క్రీడలు ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులు ఎక్కడా కూడా ఆత్మహత్యలకు పాల్పడిన దాఖలాలు లేవని, విద్యతో పాటు స్పోర్ట్స్ తప్పనిసరి అని ఆయన వ్యాఖ్యానించారు..

కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగరాలలో అందుబాటులో వున్న కార్పొరేట్ విద్యను ఇక్కడ అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ ఇర్షాద్ సేవలు అభినందనీయమన్నారు. గ్లోబల్ రెయిన్ బో స్కూల్ విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి తాను విద్యను అభ్యసించిన స్కూల్ గ్లోబల్ రెయిన్ బో అని గర్వంగా చెప్పుకోవాలని కోరారు..

ప్రతి ఒక్క విద్యార్థికి గెలుపు తథ్యమని, కొన్ని సందర్భాల్లో మలుపులు ఉంటాయని ఆ మలుపు కూడా గెలుపుకు పునాది కావాలని ఆయన అన్నారు..కూసుమంచి నా ఊరేనని నా తండ్రి ఇక్కడే జన్మించారని ఆయన తన స్వగ్రామాన్ని గుర్తు చేశారు..

తల్లితండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లలకు నచ్చిన కోర్స్ ని నచ్చిన క్రీడలలో వారికే ప్రాధాన్యత ఇవ్వాలని, వారి విద్యా ఇష్టాలకు అడ్డు చెప్పవద్దని ఆయన అన్నారు. విద్యనభ్యసించే స్టూడెంట్స్ భవిష్యత్లో తమ భవితవ్యాన్ని నిర్దేశించుకుని వారి కుటుంబంతో పాటు సమాజానికి తోడ్పాటును అందించే విధ%శీ%గా కృషి చేయాలని సూచించారు.

కూసుమంచి 1000 మంది విద్యార్థుల సంఖ్యకు పైగా , గరిష్ఠ ఉత్తీర్ణత ఫలితాలు హర్షణీయమన్నారు.

ఇంతమంది విద్యార్థులకు క్రమశిక్షణతో చదువు చెప్పడం ఆశామాషి కాదని, నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిలచేత స్కూల్ ని నిర్వహించడం కూడా కత్తిమీద సాములాంటిదేనని ఆయన అన్నారు.. తాను చిన్న పిల్లల వైద్యుడిని కాబట్టి చిన్నారుల మైండ్ సెట్, సైకాలజీ తనకు తెలుసునని పిల్లల మనస్తత్వానికి తగినట్లుగా పేరెంట్స్ వ్యవహరించినప్పుడే మిశ్రమ ఫలితాలు వస్తాయని అన్నారు.

ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు వారి జీతం కోసం పని చేయడం లేదని నెలకు జీవితాలు అందించేందుకు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు.. ఇక్కడ నెలకు విద్యను బోధించే ఉపాధ్యాయులకు డిగ్రీలు ఉన్నాయి.. హైదరాబాద్, ఖమ్మం వేరే ప్రాంతాల స్కూల్ లకు విద్యా సేవలను అందించవచ్చు కానీ, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం విద్యా వ్యవస్థ నిబద్ధతను చూసి యాజమాన్యంతో తాము కూడా విద్యా బోధనలో విశేష సేవలు అందిస్తాం అంటూ ఇక్కడే వారి సేవలను అందించడం మాటల్లో చెప్పలేనిదన్నారు.

పిల్లల తల్లిదండ్రులే మొదటి గురువులు అని పేర్కొన్నారు పిల్లల ఆలన పాలనతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.. జీవితంలో స్థిరపడాలంటే నాలుగు స్తంభాలు ఉన్నాయని ఆనందం,ఆరోగ్యం, ఆర్థికం, అభిమానం అని ఇవినాలుగు సంపాదించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు సముచిత ప్రాధాన్యత దక్కుతుందని ఆయన అన్నారు... ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ సంతకమే సెలబ్రిటీ ఆటోగ్రాఫ్ గా మారాలని ఆ దిశగా నేటి విద్యార్థులు రేపటి భావిభారత ప్రయోజకులుగా తీర్చిదిద్దబడాలని అన్నారు..

డబ్బు వెనక మీరు పరిగెత్త వద్దని, ఏదైతే మీరు లక్ష్యాలు ఎంచుకున్నారో.. ఆ లక్ష్యాలకు చేరువైనప్పుడే... ఆడబ్బే... మీవెంట పరుగులు తీస్తుందని ఆయన అన్నారు.

కుళ్ళు కుతంత్రాల వ్యవస్థకు చరమీయతం పాడేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇప్పటినుంచే లోక జ్ఞాన పాటలు బోధించాలని ఆయన సూచించారు.. తాను చదువుకునే రోజుల్లో తనకు కులం గురించి తెలియదని, తన కులం ఏంటో తెలియకుండానే నా విద్యాభ్యాసాన్ని పూర్తి చేశానని, కుల మతాలకు అతీతమైన సమాజంలో తాను పెరిగానని...అదేవిధంగా ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు మతసామరస్యం వెల్లి విరిసే విధంగా తోడ్పాటు అందిస్తే ఆరోగ్యవంతం మైన సమాజాన్ని నిర్మించ వచ్చునని ఆయన పేర్కొన్నారు..

ఈ పాఠశాలలో అన్ని మతాలకు చెందిన సాంస్కృతిక కార్యక్రమాల నృత్యాలను రూపొందిస్తూ చిన్నారుల వేషధారణలు చూస్తుంటే భారతదేశం గర్వించేలా ఇక్కడ కార్యక్రమాలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తాను ప్రత్యక్షంగా చూసిన భావోద్వేగాన్ని మీతో పంచుకుంటున్నాని ఆయన అన్నారు.పాఠశాల యజమాని ముస్లిం అని, తన తన ప్రియ మిత్రుడు జర్నలిస్ట్ ఖదీర్ కూడా ముస్లిమేనని, కుల మతాలకు అతీతంగా ఈ సమాజంలో మెలిగినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం డెవలప్ అవుతుందని ఆయన అభివర్ణించారు.

ప్రస్తుత సమాజంలో మీ పిల్లలు ఎదిగి ఉన్నత స్థాయిలో నిలిచి పలువురికి తోడ్పాటు అందించినప్పుడు వచ్చే కిక్కు మరేందులోనూ రాదని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కూసుమంచి మండల కేంద్రంలో ఇంతటి ఖ్యాతి కలిగిన గ్లోబల్ రెయిన్ బో విద్యా సంస్థ సేవలు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు..

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అధ్యాపకులకు ఆయా విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.తొలుత ఎల్ కేజీ, యూకేజీ, ఫస్ట్, సెకండ్ క్లాస్ చిన్నారుల నృత్యాలు ఆద్యాంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి.

అనంతరం పాఠశాల యాజమాన్యం ఇర్షాద్ ఆద్వర్యంలో జరిగిన వార్షికోత్సవ సభలో

జిల్లా ట్రెస్మా అధ్యక్షులు జి.కాంతారావు, ట్రెస్మా రాష్ట్ర నాయకులు కే.శశిధర్ రెడ్డి,రామచంద్రయ్య , జిల్లా కోశాధికారి నాసరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి , పాలేరు డివిజన్ ప్రెసిడెంట్ బి.శివకృష్ణ, పాలేరు డివిజన్ సెక్రటరీ బి.శ్రీనివాస్, ఖమ్మం నగర కార్యదర్శి శ్రీకాంత్ , నగర కోశాధికారి సూరిబాబు, జేవిఆర్ కాలేజీ ఫౌండర్ ప్రెసిడెంట్ రమేశ్ లతో పాటు గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ ఇంచార్జ్ జాహ్నవి, పాపారావు , నరేంద్ర వర్మ, అకాడమీక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ ఖదీర్ లకు శాలువాలతో ఘన%శీ%గా సత్కరించారు..

ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు %ఔజీఖీ% నాయకులు దువ్వాసాగర్ మాధవ్ చౌదరి, జానీ పాషా , యాకేష్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్.

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,** పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం లికాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట కలిగిన జగ్జీవన్ రామ్ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సామజిక సమానత్వం కోసం, దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని అన్నారు. కుల రహిత సమాజం కోసం పాటు బడిన నిజమైన దేశ నాయకులు జగ్జీవన్ రామ్ అని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు దండోరా శ్రీను, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాం రెడ్డి, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, దేవి లాల్, భట్టు మురళి, కందుకూరి రాము, షేక్ చాంద్ పాషా, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, షేక్ బాషా, డిష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 05,** జిల్లా ప్రజలకు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాలు శుకమయం కావాలని ఆకాంక్షించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం వెళ్లి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్, పోలిసు, ఇతర ప్రభుత్వ శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలనీ, రహదారుల వెంట గట్టి బందోబస్తుతోపాటు వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన సెంటర్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించానని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో జరిగే ఉత్సవ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖలు ఆదేశించానని అందుకు సంబందించిన ఏర్పాట్లు జరిగాయని కూనంనేని తెలిపారు.

## సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ నాయకుల చేత పంపిణీ చేయడం సరైనది కాదు.

- బిజెపి పార్టీ మండల శాఖ వలిగొండ.
- ప్రతి రేషన్ షాపు దగ్గర ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5.** అధికారులు చేయవలసిన పనిని స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలం తోటి కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మెల్యే అనుచరులు కొన్ని గ్రామాల్లో రేషన్ షాపుల వద్ద నిసిగ్గుగా రేషన్ పంపిణీ చేయడాని , అదేవిధంగా అన్ని రేషన్ షాప్ ల వద్ద గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఫోటో అధికారులు తక్షణమే పెట్టించాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ కార్యకర్తల చేత పంపిణీ చేయడాని తీవ్రంగా ఖండిస్తూ. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ కార్యాలయంలో శనివారం రోజున బో ల్ల సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్యనాయకులు సమావేశంలో మండలాధ్యక్షుడు మాట్లాడుతూ ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, అక్కడ ఉండే స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేషన్ పంపిణీ చేయడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం పార్లమెంట్లో ఆమోదింపబడ్డ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు పేద ముస్లింలకు ఎంతో ఉపయోగపడుతుందని , అనేకమంది భూ కబ్జా కోర్ల వద్ద ఉన్నటువంటి భూములు పరిరక్షించబడతాయని సుపరిపాలనకు నరేంద్ర మోడీ పాలన పారదర్శకతకు ఈ వక్ఫ్ బోర్డ్ సవరణనే ఒక ఉదాహరణ అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల ముఖ్య నాయకులు ఏల చంద్రశేఖర్ గారు, కొప్పుల యాద రెడ్డి గారు, కందుల తానేష్ గారు, వంద నరసింహ గారు, లోడ లింగస్వామి గారు, మారోజు అనిల్ కుమార్ గారు, ఎలిమినేట్ వెంకటేశం గారు, మందుల నాగరాజు గారు, ఎదురుగట్ల వెంకటేశం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా నలుమూలలా కాషాయం జెండా రెపరెపలాడాలి



ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

**నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**సి కె న్యూస్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నేడు జరుగనుంది. పార్టీ శ్రేణులు ఖమ్మం జిల్లా నలుమూలలా ఘనంగా వేడుకలు నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. 1980 ఏప్రిల్ 6న జనతా పార్టీ నుండి విడిపోయిన నాటి నుండి నేటి వరకు అనేక పలుమార్లు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా మిగిలిపోయిందని, ప్రతిపక్షాలు అన్నీ ఏకమైనా దేశంలో బిజెపి బలం ఏమాత్రమూ తగ్గలేదని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండల కేంద్రాలు, గ్రామాలతో పాటు అన్ని ప్రాంతాల్లో బిజెపి జెండా ఎగురవేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

**నేడు జిల్లాలో నెల్లూరి పర్యటన**

బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు జిల్లా బిజెపి కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల్కెంది. ఆదివారం ఉదయం 8.45 గంటలకు గట్టయ్యసెంటర్లోని ఖమ్మం జిల్లా బిజెపి క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం ఖమ్మం అర్బన్ మండలంలోని బల్లేపల్లి, నగరంలోని రోటరినగర్,, వన్టౌన్, త్రీటౌన్ ప్రాంతాల్లో పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కొణిజర్ల మండలంలోని అనంతారం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అయిత పరంజ్యోతి



**ఏప్రిల్ 05 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, పెద్ద కుమారుని రామ్ చరణ్ తేజ్.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అయిత పరంజ్యోతి , ఆయన మాట్లాడుతూ ఈ వేడుక మహానేత డాక్టర్, బాబుజగ్జీవన్ రామ్ 5-4-2025 నాడు జరగడం తాను ఏ జన్మ బంధము పుణ్యమో మహనీయుడి పుట్టినరోజు నాడే ఈ యొక్క పుట్టినరోజు వేడుక జరగడం సంతోషకరం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, అయిత రఘు రాములు, ఎర్ర యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, మేకల రవి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రావు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఆరూరు చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న సమక్షంలో వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు, మీడియాతో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం వారి బాగోగుల కోసం నిరంతరము శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రావు అని, స్వతంత్ర సమరయోధుడు మాజీ ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సభ్యులు మరియు మండల సభ్యులు, సంగిశెట్టి క్రిస్టఫర్ శీలం స్వామి కొండూరు సత్తయ్య సలిగంజి బిక్షపతి దుబ్బ దానయ్య సాయిని యాదగిరి సిరిపంగి స్వామి మచ్చ గిరి నాగేష్ తదితరులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేషనల్ కిసాన్ సెల్ కన్వీనర్ గా, చెరుకు శ్రీనివాస్ రెడ్డి

శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు నవీన్



ఏప్రిల్ 05 (సీ కే న్యూస్) చేగుంట
మెదక్ జిల్లా చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నూతనంగా తెలంగాణ కిసాన్ సెల్ నేషనల్ కో - ఆర్డినేటర్ కన్వీనర్ గా నియమితులైన చేరుకు శ్రీనివాస్ రెడ్డిని, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, ఎండి మోజామిల్, మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :పల్లెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు సందర్భంగా వారి చిత్రపటానికి కూలమాలలు వేసి నివాళులు అర్పించనైనది కార్యక్రమములో పాల్గొన్నవారు కారోబార్ నోముల స్వామి మేడి యాదయ్య జానయ్య సుదర్శన్ సాయిలు పుష్పమ్మ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ప్రణాళికాబద్ధ కృషి చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- పోటీ ప్రపంచంలో ఎవరికి తక్కువ కాకుండా మనకు మనమే పోటీగా రాణించాలి
- బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించి, అభ్యర్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -05:పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం బైపాస్ రోడ్ లోని జలగం వెంగళరావు తెలంగాణ బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు.

గ్రూప్ డి, న్యాయ విభాగం, జూనియర్ లెక్చరర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఐ.డీ.బి.సి. వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన వాటర్ కూలర్స్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభ్యర్థులతో సమూహంగా కూర్చుని మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, దాని సాధనకు నిజాయితీగా శ్రమ చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉందన్నారు.

ఆలోచనతో పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి ప్రయత్నంలో గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మన బాధ్యతలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని తెలిపారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చేరుకోని ఉన్నత స్థితిని బిడ్డలు, తన సాధించాలనే కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని ఉద్బోదించారు.

చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు.

మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఘనంగా డా,, బాబు జగ్జీవన్ రామ్118 వ జయంతి వేడుకలు

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్
- అణగారిన వర్గాల హక్కుల కోసం
- సామాజిక సమానత్వం కోసం
- అలుపెరుగని సమరం సాగించిన
- రాజకీయ దూరందరుడు
మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్
- నల్ల చంద్ర స్వామి మాదిగ
ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు
ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం లోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద సమాతా వాది భారత మాజీ ఉప ప్రధాని డా,,బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా మాదిగ దండోరా (ఎమ్మార్పియస్) ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ దూరందరుడు అని జీవిత కాలం ఓటమి ఎరుగని ధీరుడు అని నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిస్టర్ గా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు గా 50 ఏండ్ల పార్లమెంటేరియన్ అని 30 ఏండ్ల కేబినెట్ మినిష్టర్ అని ఆయన మినిష్టర్ గా పని చేసిన కాలంలో అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు గా నిలిచాడని అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ అని బీజే ఆర్ అంటేనే ఓ చరిత్ర అని అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ అని ఆమహాయోధున్ని స్మరిస్తూ దేశ ప్రజలందరికీ వారి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని అన్నారు. మహనీయ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో పోరాడుతున్న దండోరా ఉద్యమకారులుగా బాబుజీ గారి ఆశయాల సాధన కోసం ఆచరణలో ముందుకు సాగుతూ శ్రమిస్తామని ప్రకటించడం జరిగింది.

కేంద్రం మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ గారి కి భారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రాష్ట్రం కూడా జగ్జీవన్ రామ్ గారికి భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాము.

ఈ కార్యక్రమంలో
ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,
మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ,
శ్రీ రామ లింగేశ్వర దేవస్థానం డైరెక్టర్ గట్టు శేఖర్ మాదిగ,
సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,
భూషి చంద్రయ్య మాదిగ,గట్టు శ్రీరాములు మాదిగ,
మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,
ఎమ్మార్పియస్ మండల,పట్టణ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ,మామిడి అనిల్ మాదిగ,మందుల విజయ్ మాదిగ,
సూరారం మహేష్ మాదిగ, భూషి మహేష్ మాదిగ,
మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ, ముప్పిడి రాజు మాదిగ,కదిరే పరుశురాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమారుని ఆశీర్వదించిన, మండల్ అధ్యక్షుడు నవీన్



ఏప్రిల్ 05 ( సీ కే న్యూస్) చేగుంట :
చేగుంట మండల్ కేంద్రంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, పెద్ద కుమారుని రామ్ చరణ్ తేజ్.
జన్మదిన వేడుకల్లో పాల్గొన్నీ వారి కుమారుని ఆశీర్వదించిన వడ్ల నవీన్, వారు మాట్లాడుతూ ఈ వేడుక మహానేత డాక్టర్, బాబుజగ్జీవన్ రామ్ జన్మదినం నాడు, జరగడం సంతోషం వారు, ఏ జన్మలో చేసుకున పుణ్యమో మహనీయుడి పుట్టినరోజు నాడే ఈ కుమారుని పుట్టినరోజు వేడుక జరగడం సంతోషకరం అని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, అయిత రఘు రాములు, ఎర్ర యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, మేకల రవి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి118వ జయంతి సందర్భంగా

- అత్మకూరు యం లో
- అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించి న రాజకీయ దురంధరుడు మహనీయ డా బాబు జగ్జీవ న్ రామ్



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :
ఈ కార్యక్రమంలో కనుకుంట్ల యాదగిరి కూరెళ్ళ అనిల్ గట్టు శేఖర్ కదిరి దశరథ కూరేళ్ల విద్యాసాగర్ గట్టు రాజు వేముల గణేష్ సూరారం క్రాంతి మేడ నర్సింగరావు హైమత్ పవన్ మనోజ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# సంత స్థలంపై గత కొన్నేళ్లుగా వివాదం...

### పూజారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు...

### విచారణ జరిపిన హైకోర్టు అడ్వకేట్ కమీషన్ అమృతరావు

పెబ్బేరు ఏప్రిల్05 (సి కే న్యూస్)పెబ్బేరు పట్టణానికి ఆర్థిక వనరుగా ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భూమి అయిన సంత స్థలంపై గత కొన్నేళ్లుగా వివాదం నడుస్తున్న విషయం విదితమే. అయితే ఆలయ పూజారులు సంత స్థలంలో సంత నడపవద్దని పిటిషన్ వేయగా పూజారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో సంత కాంట్రాక్టర్లకు నోటీసులు కూడా అందాయి. కోర్టులో కేసు నడుస్తున్నా కూడా సంత యథావిధిగా నడుస్తుండటంతో హైకోర్టు తమ అడ్వకేట్ కమీషన్ అమృతరావును విచారణ నిమిత్తం శనివారం పెబ్బేరు సంతకు పంపింది. ఈ సందర్భంగా ఆయన పెబ్బేరు తహసీల్దారు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డిలతో కలిసి సంతలో పర్యటించారు. ఆయన సంత మొత్తం తిరుగుతూ సంతకు వచ్చిన వ్యాపారులు, ప్రజలతో మాట్లాడారు. సంత ఎన్ని సంవత్సరాల నుంచి జరుగుతుంది.. ఎక్కడెక్కడ నుంచి ఇక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి వస్తారు.. సంత ఆదాయం, కాంట్రాక్టర్లు టాక్స్ చేస్తున్నా.. ఏయే వాటికి ఎంతెంత వసూలూ చేస్తున్నారు, సంతపై ఆధారపడి ఎంత మంది జీవనోపాధి పొందుతున్నారనే విషయాలపై ఆరా తీశారు.విచారణలో తెలిసిన వివిధ అంశాలపై నివేదిక తయారు చేసి హైకోర్టులో సమర్పిస్తామని అడ్వకేట్ కమీషన్ అమృతరావు అధికారులతో చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేంద్ర, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు కర్రె స్వామి, చిన్న ఎల్లా రెడ్డి, సంత కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా భద్రాద్రి సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 05,శ్రీరామనవమికి భద్రాద్రి రామయ్య దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధిలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టాల్లో ఒకటైన ఎదుర్కోలు మహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన రాముల వారికి సుగుణాల రాశి సీతమ్మకు జరిగే కల్యాణ మహోత్సవానికి ఒక రోజు ముందు జరిగే ఎదుర్కోలు వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది.

ఋత్వికులు వేద మంత్రోచ్ఛారణలు, వేద పండితుల ప్రతి సంభాషణల మధ్య వీనుల విందుగా ఈ పండువ సాగింది. ఆలయ పరిసరాల్లో భక్తుల జయజయధ్వానాలు, శ్రీరామ నామస్మరణలతో ఎదుర్కోలు మహోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ఎదురెదురుగా శ్రీ రాములవారు, సీతమ్మ తల్లి ఆశీనులు కాగా వేదపండితులు, అర్చకులు పోటాపోటీగా వారిని కీర్తించారు.

వధూవరుల వంశ కీర్తి ప్రతిష్ఠల్ని వేదపండితులు వివరించారు. చూడచక్కని వాడు ప్రపంచానికి ఆనందం పంచేవాడు రామచంద్రుడని రామయ్య తరఫు పురోహితులు కీర్తించగా సుగుణాల రాశి సీతమ్మ వల్లే రామయ్యకు కీర్తి ప్రతిష్ఠలంటూ సీతమ్మ తల్లి తరుపున అర్చకులు అమ్మ వారిని కీర్తించారు. వేద మంత్రోచ్ఛారణలు, వేద పండితుల సంభాషణల మధ్య ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

వధూ వరుల వంశాల విశిష్ఠతను వివరిస్తూ సీతారాముల ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పారు. సీతారాముల గుణగణాలను కొనియాడారు. చల్లని సీతమ్మకు చక్కని రామయ్య చక్కని జోడి అని వేద పండితులు సంభాషించారు. వారి జంట కనుల పంట అని సీతారాముల వారిని కొనియాడారు.

# మానుకోట జిల్లా కేంద్రం మీదుగా అక్రమ ఎర్రమట్టి రవాణా

- ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఎర్ర మట్టి అక్రమ రవాణా
- పరదాలు లేకుండా ఓవర్ లోడ్ తో నడుపుతున్న లారీలు
- సమాచారం అందించిన అందుబాటులోకి రాని జిల్లా కేంద్రంలో ఉండని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన జిల్లా మైనింగ్ అధికారి
- మామూళ్ల మత్తులో జిల్లా యంత్రాంగం
- (ఏజెన్సీ) అటవీ సంపదను దోచుకుంటున్న బడాబాబులు
- రాష్ట్ర మరియు కేంద్రస్థాయిలో వీరికి ఉన్న అండదండలు ఎవరు
- జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్
- బోడ రమేష్ నాయక్
- లంబాడి హక్కుల పోరాట సమితి
- జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్

సి కె న్యూస్ ప్రతినిధి: ములుగు జిల్లా మల్లంపల్లి నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రం మీదుగా దాదాపు పదుల సంఖ్యలో లారీలు ఎర్రమట్టి రవాణా చేస్తున్నారు. ఆ లారీల పైన కనీసం పరదాలు కూడా కప్పుకోకుండా రవాణా చేయడం వల్ల ఆ లారీల నుండి వచ్చే దుమ్ము ధూళి కణాలు హైవే రోడ్డుపై వెళ్లే ప్రయాణికుల కళ్ళలో పడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈరోజు మధ్యాహ్నం దాదాపు 12 గంటల సమయంలో గూడూరు నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రం మీదుగా ఎర్ర మట్టి రవాణా చేస్తున్న లారీలు వాటి పైన పరదాలు లేకుండా నడిపిస్తున్నారు. వాహనాలకు వెనుక నుండి వచ్చే ప్రయాణంకులకు దుమ్ము ధూళి కళ్ళల్లో పడడం తో ఆ లారీలను వెంబడించి మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఏటిగడ్డ తండా వద్ద నిలిపివేయడం జరిగింది. ఆ తర్వాత సంబంధిత మైనింగ్ అధికారికి ఫోన్లో సమాచారం అందించిన కూడా సదరు అధికారి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండకుండా సరైన సమాధానం చెప్పకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా ఫోన్ కట్ చేయడం జరిగింది. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి వేరే మట్టికి (మామూలు మట్టి) సంబంధించిన పర్మిషన్లు మైనింగ్ డిపార్ట్మెంట్ నుండి తీసుకొని ఎర్ర మట్టిని అక్రమ రవాణా చేస్తున్నారు. అది కూడా ఓవర్ లోడ తో లారీలను నడిపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విధమైన నియమ నిబంధనలు పాటించకుండా అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై దృష్టి సారించి అందుబాటులో ఉండని నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుని ఇతర ప్రయాణకులకు ఆటంకం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు



# అజయ్ బాబు అరెస్టా? కిడ్నపా?



**వెంటనే సమగ్ర విచారణ జరపాలి**

**డా పిటర్ నాయక్ లకావత్**

సి కె న్యూస్ ప్రతినిధి

న్యాయబద్ధత కన్నా మానవీయతను నిలబెట్టాలి

రాజ్యాంగం అందరికీ ఒకటే – కానీ దానిని అమలు చేయడంలో ద్వంద్వవ్యతారాలు కనిపిస్తే, సమాజంలో విశ్వాసం తగ్గిపోతుంది. పాస్టర్ అజయ్ బాబు అరెస్టు ఈ తరహా అన్యాయాలకు ఉదాహరణగా మారుతోంది.

ఇది కేవలం ఒక్క వ్యక్తిపై జరిగిన అక్రమ చర్య కాదు –ఇది మత స్వేచ్ఛపై, మానవ హక్కులపై దాడి.

మన దేశంలోని ప్రతి ఒక్కరూ ౦ హిందూ అయినా, క్రైస్తవుడైనా, ముస్లింగా, సిక్కా ౦ తాము నమ్మే దేవుణ్ని సేవించుకోవాలి, మాటలతో గళం వినిపించుకోవాలి, న్యాయం కోరుకోవాలి అనే హక్కు వారిది. ఇది భారతదేశపు మూల భావన.

ఈ నేపథ్యంలో, మత సామరస్యాన్ని భంగపరిచే ప్రయత్నాలు, ఎలాంటి మతమతాల వారైనా కావచ్చు %–% చట్టం ఎదురుగా నిలబడాలి.

మతోన్మాద చర్యలు, రెచ్చగొట్టే ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో ద్వేష ప్రచారం ఇవన్నీ శాంతిని ఛిద్రముచేసే ఆయుధాలు. వీటిని నిష్క్రమించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది.

పోలీసు వ్యవస్థ – ప్రజల రక్షణకు, రాజకీయాలకు కాదు

పోలీసు శాఖ అనేది ఒక న్యాయబద్ధ వ్యవస్థ, అది రాజకీయ ఒత్తిడులకు లోనవవకూడదు.

వారు ప్రజల ఆస్తిని, జీవాన్ని, మానసిక స్థిరత్వాన్ని కాపాడే విధంగా న్యాయ పరంగా వ్యవహరించాలి.

పాస్టర్ అజయ్ బాబు తన భావాన్ని వ్యక్తీకరించినందుకు అరెస్టు చేయడం అంటే ౦ అది భయాన్ని సృష్టించే ఒక సంకేతం. ఇది మతాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని తగ్గించేందుకు చేయబడిన చర్యగా సమాజం భావించవచ్చు. ఇది ప్రమాదకరం.

మత స్వేచ్ఛ – ప్రజాస్వామ్య ప్రాణం

ఇలాంటి ఘటనలపట్ల ప్రజలు స్పందించాలి. శాంతియుతంగా స్పందించాలి. కానీ స్పష్టంగా స్పందించాలి. నిర్లక్ష్యంతో చూసిన ప్రతిసారీ, మనం ఒక విలువను కోల్పోతాం.

మౌనంగా ఉన్న ప్రతిసారీ, అశాంతికి మార్గం తీసిపెడతాం. మన సమాజం శాంతికి, ప్రేమకు, పరస్పర గౌరవానికి ప్రతిబింబం కావాలి.

మతం పేరుతో హింస, అరెస్టులు, బెదిరింపులు జరగకూడదు.

ప్రభుత్వాలు, నాయకులు – ప్రజల మనోభావాలకు స్పందించి, సమగ్రంగా, న్యాయబద్ధంగా స్పందించాలి.

ఈ పరిస్థితి ఏ వ్యక్తిగత సంఘటనతో ముగియదు. ఇది దేశం కోసం, సమాజం కోసం మేల్కొనే ఘట్టం కావాలి.

“నిర్యాతన ఎదురైనా, మన గళం నిలవాలి. అన్యాయం ఎదురైనా, మన విలువలు నిలవాలి.”

# శ్రీ రాముని సేవలో మదర్ ఎన్జీవో మాగంటి.

నవమి కి విచ్చేయు భక్తులకు సుమారు 30 వేల రూపాయల సరుకుల వితరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 05,భద్రాద్రి జిల్లా భద్రాచలం శ్రీరామనవ సందర్భంగా భద్రాచలం విచ్చేస్తున్న భక్తులకు భక్త మహాశయులకు అందరికీ మదర్ ఎన్జీవో ఫౌండర్ మాగంటి వెంకటేశ్వర రావు తమ వంతు సహాయ సహకారాల నిమిత్తం తన సంస్థ ద్వారా ఐదువేల మినరల్ వాటర్ ప్యాకెట్లు మరియు ఐదువేల మజ్జిగ ప్యాకెట్లను శనివారం నాడు భద్రాచలం ఆర్డీవో ఆదేశాల మేరకు మిషన్ భగీరథ డిఈ మరియు ఏఈ లకు 30 వేల రూపాయల సరుకులను వితరణగా అందించడం జరిగింది, మదర్ ఎన్జీవో మాగంటి మాట్లాడుతూ భద్రాచలం విచ్చేయులకు భక్తులకు భక్త మహాశయులకు పుర ప్రముఖులకు అధికారులు అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని సంతోషంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మదర్ ఎన్జీవో అధ్యక్షుడు మాగంటి వెంకటేశ్వరరావు, జోజి, మరియు తదితరులు పాల్గొన్నారు

# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి. - పొదెం వీరయ్య.

చైర్మన్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 05,మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువ లేనివని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య కొనియాడారు.

శనివారం తన క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి 'పొదెం' పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం 'పొదెం' మాట్లాడుతూ... జాతీ యోద్యమంలో పాల్గొనటమే కాకుండా,రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలందించారని గుర్తు చేశారు. స్వతంత్ర భారతదేశంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు.

రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని పేర్కొన్నారు. కలెక్టర్ తెలిపారు. హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా తనదైన ముద్ర వేశారని వెల్లడించారు. దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని పేర్కొన్నారు

# శ్రీరామనవమి సందర్భంగా పలు దేవాలయాలకు బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



సి కె న్యూస్ ప్రతినిధి: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల పలు దేవాలయాలకు శ్రీరామనవమి సందర్భంగా ఒక్కొక్క దేవాలయానికి 50 కేజీల బియ్యాన్ని అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్ ఆంజనేయ స్వామి ఆలయానికి 50 కేజీలు, శ్రీ రాంనగర్ లోని నవమి మండపానికి 50 కేజీలు మరియు జలగం నగర్ లోని శ్రీ సీతారామ దేవస్థానం కు 50 కేజీల చొప్పున తన వంతు సహాయంగా రేపు జరగబోయే అన్నదాన కార్యక్రమాలకు అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు సంగయ్య,కళ్లెం.శేష్ రెడ్డి,ఖాజామియా,నాగయ్య,సాయి,యాదగిరి,రామాచారి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో స్కూల్..










- డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాంలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి.
- లిముమ్వన్నెల జెండా ఉంచా రహే హమారా..దిశగా వీచే వాయువునవుదాం...
- విద్యతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు కీర్తి ప్రతిష్టల కోసం కృషి చేయాలి..
- కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగర కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఇర్షాద్ సేవలు అభినందనీయం..
- గ్లోబల్ రెయిన్ బో స్కూల్ స్టూడెంట్స్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..
- ప్రతీ స్టూడెంట్ కి గెలుపు తథ్యం. మలుపులు గెలుపుకు పునాది కావాలి.
- లికూసుమంచి నా ఊరే.. మా నాన్నగారు ఇక్కడే జన్మించారు..
- లివిద్య, క్రీడారంగాలలో విద్యార్థుల ఇష్టాలకు తల్లిదండ్రులు మద్దతు పలకాలి...
- లిభవిష్యత్లో సమాజానికి తోడ్పాటును అందించే విధ%శీ%గా కృషి చేయాలి.
- లిమత సామరస్యాన్ని పెంపొందించేలా పిల్లల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి..
- ఉర్రూతలూగించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు..
- గ్లోబల్ రెయిన్ బో గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో డాక్టర్ కూరపాటి ప్రదీప్..




**సి కె న్యూస్ ప్రతినిధి** : క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అని, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాల గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడు వీధి దీపాల క్రింద కూర్చుని చదివి భారత రాజ్యాంగ నిర్మాత అయినారని, వీధిదీపాల క్రింద కూర్చుని చదివే స్థితి నుంచి వెలుతురుని పంచే ఎల్ ఈ డి కాంతిలో మన పిల్లలు చదువుకుంటూ ఉన్న పరిస్థితిని. మనం చూస్తున్నాం అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, సైకిల్ పై పేపర్ వేసిన దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఉద్ఘాటించారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి , పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.. చదువుతో పాటు క్రీడలలో విద్యార్థులు భాగస్వామ్యం అయినపుడే శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యానికి ఈ క్రీడలు ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులు ఎక్కడా కూడా ఆత్మహత్యలకు పాల్పడిన దాఖలాలు లేవని, విద్యతో పాటు స్పోర్ట్స్ తప్పనిసరి అని ఆయన వ్యాఖ్యానించారు.. కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగరాలలో అందుబాటులో వున్న కార్పొరేట్ విద్యను ఇక్కడ అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ ఇర్షాద్ సేవలు అభినందనీయమన్నారు. గ్లోబల్ రెయిన్ బో స్కూల్ విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి తాను విద్యను అభ్యసించిన స్కూల్ గ్లోబల్ రెయిన్ బో అని గర్వంగా చెప్పుకోవాలని కోరారు..ప్రతి ఒక్క విద్యార్థికి గెలుపు తథ్యమని, కొన్ని సందర్భాల్లో మలుపులు ఉంటాయని ఆ మలుపు కూడా గెలుపుకు పునాది కావాలని ఆయన అన్నారు..కూసుమంచి నా ఊరేనని నా తండ్రి ఇక్కడే జన్మించారని ఆయన తన స్వగ్రామాన్ని గుర్తు చేశారు..తల్లితండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లలకు నచ్చిన కోర్స్ ని నచ్చిన క్రీడలలో వారికే ప్రాధ్యాన్యత ఇవ్వాలని, వారి విద్యా ఇష్టాలకు అడ్డు చెప్పవద్దని ఆయన అన్నారు. విద్యనభ్యసించే స్టూడెంట్స్ భవిష్యత్లో తమ భవితవ్యాన్ని నిర్దేశించుకుని వారి కుటుంబంతో పాటు సమాజానికి తోడ్పాటును అందించే విధ%శీ%గా కృషి చేయాలని సూచించారు. కూసుమంచి 1000 మంది విద్యార్థుల సంఖ్యకు పైగా , గరిష్ఠ ఉత్తీర్ణత ఫలితాలు హర్షణీయమన్నారు. ఇంతమంది విద్యార్థులకు క్రమశిక్షణతో చదువు చెప్పడం ఆశామాషి కాదని, నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిలచేత స్కూల్ ని నిర్వహించడం కూడా కత్తిమీద సాములాంటిదేనని ఆయన అన్నారు.. తాను చిన్న పిల్లల వైద్యుడిని కాబట్టి చిన్నారుల మైండ్ సెట్, సైకాలాజీ తనకు తెలుసునని పిల్లల మనస్తత్వానికి తగినట్లుగా పేరెంట్స్ వ్యవహరించినప్పుడే మిశ్రమ ఫలితాలు వస్తాయని అన్నారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు వారి జీతం కోసం పని చేయడం లేదని నెలకు జీవితాలు అందించేందుకు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు.. ఇక్కడ నెలకు విద్యను బోధించే ఉపాధ్యాయులకు డిగ్రీలు ఉన్నాయి.. హైదరాబాద్, ఖమ్మం వేరే ప్రాంతాల స్కూల్ లకు విద్యా సేవలను అందించవచ్చు కానీ, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం విద్యా వ్యవస్థ







నిబద్ధతను చూసి యాజమాన్యంతో తాము కూడా విద్యా బోధనలో విశేష సేవలు అందిస్థాం అంటూ ఇక్కడే వారి సేవలను అందించడం మాటల్లో చెప్పలేనిదన్నారు. పిల్లల తల్లిదండ్రులే మొదటి గురువులు అని పేర్కొన్నారు పిల్లల ఆలన పాలనతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.. జీవితంలో స్థిరపడాలంటే నాలుగు స్తంభాలు ఉన్నాయని ఆనందం,ఆరోగ్యం, ఆర్థికం, అభిమానం అని ఇవినాలుగు సంపాదించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు సముచిత ప్రాధాన్యత దక్కుతుందని ఆయన అన్నారు... ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ సంతకమే సెలబ్రిటీ ఆటోగ్రాఫ్ గా మారాలని ఆ దిశగా నేటి విద్యార్థులు రేపటి భావిభారత ప్రయోజకులుగా తీర్చిదిద్దబడాలని అన్నారు.. డబ్బు వెనక మీరు పరిగెత్త వద్దని, ఏదైతే మీరు లక్ష్యాలు ఎంచుకున్నారో.. ఆ లక్ష్యాలకు చేరువైనప్పుడే... ఆడబ్బే... మీవెంట పరుగులు తీస్తుందని ఆయన అన్నారు.

కుళ్ళు కుతంత్రాల వ్యవస్థకు చరమీయతం పాడేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇప్పటినుంచే లోక జ్ఞాన పాటలు బోధించాలని ఆయన సూచించారు.. తాను చదువుకునే రోజుల్లో తనకు కులం గురించి తెలియదని, తన కులం ఏంటో తెలియకుండానే నా విద్యాభ్యాసాన్ని పూర్తి చేశానని, కుల మతాలకు అతీతమైన సమాజంలో తాను పెరిగానని...అదేవిధంగా ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు మతసామరస్యం వెల్లి విరిసే విధంగా తోడ్పాటు అందిస్తే ఆరోగ్యవంతం మైన సమాజాన్ని నిర్మించ వచ్చునని ఆయన పేర్కొన్నారు.. ఈ పాఠశాలలో అన్ని మతాలకు చెందిన సాంస్కృతిక కార్యక్రమాల నృత్యాలను రూపొందిస్తూ చిన్నారుల వేషధారణలు చూస్తుంటే భారతదేశం గర్వించేలా ఇక్కడ కార్యక్రమాలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిషయోక్తి లేదని తాను ప్రత్యక్షంగా చూసిన భావోద్వేగాన్ని మీతో పంచుకుంటున్నాని ఆయన అన్నారు.పాఠశాల యజమాని ముస్లిం అని, తన తన ప్రియ మిత్రుడు జర్నలిస్ట్ ఖదీర్ కూడా ముస్లిమేనని, కుల మతాలకు అతీతంగా ఈ సమాజంలో మెలిగిప్పుడే ఆరోగ్యకరమైన సమాజం డెవలప్ అవుతుందని ఆయన అభివర్ణించారు. ప్రస్తుత సమాజంలో మీ పిల్లలు ఎదిగి ఉన్నత స్థాయిలో నిలిచి పలువురికి తోడ్పాటు అందించినప్పుడు వచ్చే కిక్కు మరేందులోనూ రాదని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కూసుమంచి మండల కేంద్రంలో ఇంతటి ఖ్యాతి కలిగిన గ్లోబల్ రెయిన్ బో విద్యా సంస్థ సేవలు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అధ్యాపకులకు ఆయా విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.తొలుత ఎల్ కేజీ, యూకేజీ, ఫస్ట్, సెకండ్ క్లాస్ చిన్నారుల నృత్యాలు ఆధ్యాంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం ఇర్శాద్ ఆద్వర్యంలో జరిగిన వార్షికోత్సవ సభలో జిల్లా ట్రెస్మా అధ్యక్షులు జి.కాంతారావు, ట్రెస్మా రాష్ట్ర నాయకులు కే.శశిధర్ రెడ్డి,రామచంద్రయ్య , జిల్లా కోశాధికారి నాసరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి , పాలేరు డివిజన్ ప్రెసిడెంట్ బి.శివకృష్ణ, పాలేరు డివిజన్ సెక్రటరీ బి.శ్రీనివాస్, ఖమ్మం నగర కార్యదర్శి శ్రీకాంత్ , నగర కోశాధికారి సూరిబాబు, జేవిఆర్ కాలేజీ ఫౌండర్ ప్రెసిడెంట్ రమేశ్ లతో పాటు గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ ఇంచార్జ్ జాహ్నవి, పాపారావు , నరేంద్ర వర్మ, అకాడమీక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ ఖదీర్ లకు శాలువాలతో ఘన%శీ%గా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు దువ్వాసాగర్ మాధవ్ చౌదరి, జానీ పాషా , యాకేష్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..



